చివర కునికిపాట్లు పడుతున్న 'కోచ్ అటెండెంట్' తప్ప మరెవ్వరూ కనుపించలే దతనికి. అందరూ గాఢనిద్రలో ఉన్నారు. సిగరెట్టు తాగటం అయిపోయాక టాయిలెట్‌కు వెళ్ళి కూపేలోకి వచ్చి తలుపు వేసి బెర్తుమీద వాలాడు.

నిద్ర రావటంలేదు. సామన్లతో పంపిన లారీ కాకినాడ దరిదాపులకు వెళ్ళి ఉండవచ్చని మనసుకు తోచింది. స్కూటీ ఏం చేస్తూంటుందోనని ఓ క్షణం ఆలోచించాడు. హైదరాబాదులో అయితే ఇంటిచుట్టూ యమకింకరుడిలా తిరుగుతూండేది. లారీలో ఇరుకు స్థలంలో దానికి తప్పకుండా ఇబ్బందిగానే ఉంటుంది. ఎందుకో రామారావుకు సంతోషంగా అనిపించలేదు.



పెద్ద పాప జ్యోత్స్న ఏదో భయంగా పలవరించి "అమ్మా! అమ్మా!" అంటూ పొర్లింది. లేచి పాపను ప్రేమగా గుండెమీద నిమిరి నెమ్మదిపరిచి మళ్ళీ పడుకున్నాడు. ప్రియంవద నిద్రలోకి జారుకున్నట్లుంది. కదలికలేదు.

** ** **

సామర్లకోట చేరుకునేసరికి తెల్లవారి ఆరున్న రయింది. అయిదు గంటలకే లేచి దంతధావనం ముగించుకుని పిల్ల లిద్దర్నీ లేపి బయట ఉన్న చిన్న చిన్న వస్తువుల్ని సూట్‌కేసుల్లో సర్దేశారు. చల్లటిగాలి విసురుగా వీస్తూ రొద పెడుతూంటే, వర్షం చికాకు కలిగిస్తూ తుంపరగా పడుతూన్నది. బంగాళాఖాతంలోని డిప్రెషను పూర్తి ప్రభావాన్ని చూపించేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆకాశం కాటుక చీకట్లలాటి నల్లటి కారుమేఘాలతో పూర్తిగా కప్పడిపోయింది.

రామారావు కిటికీలోంచి బయటకు చూసేసరికి తన కింది ఆఫీసరు త్యాగరాజూ, అతని వెనకాల ఓ వ్యానూ హడావిడిగా వస్తూండటం కనిపించింది. రామారావును గమనించి వినయంగా రెండు చేతులూ జోడించి నమస్కారం చేసి చెప్పాడు త్యాగరాజు—"మనం ఇక్కడే దిగి జీపులో వెళ్దాం సార్! బోగీలు డిటాచయి కాకినాడ చేరుకునేలోపుగా మనం గెస్టుహౌసుకు వెళ్ళిపోవచ్చు" అని.

సూట్‌కేసులూ, టి.వి. ప్యాకేజీ దింపించి జీపులో సర్దించమని చెప్పి, ఆ పని అయ్యాక పోర్టరుకు డబ్బు లిచ్చి పంపి జీపు దగ్గరకు నడిచాడు రామారావు.

"ఇల్లు మీ రెంతో ఇష్టపడతారు మేడమ్! ప్రశాంతమైన వాతావరణం, మంచి పొరుగు. స్కూలుకు ఓ ఫర్లాంగు దూరంకంటే ఎక్కువుండదు... రీజనబుల్ రెంట్" వెనకాల సీట్లో కూర్చున్న ప్రియంవదతో కళ్ళజోడు మీద చినుకులు పడకుండా కుడి చేయి అడ్డు ఉంచుకుని చెబుతున్నాడు త్యాగరాజు. నవ్వుతూ వింటోం దామె. పిల్లలు గొడుగు కింద చేరి డ్రైవరుకు జోక్స్ చెప్పి నవ్విస్తున్నారు బొత్తిగా కొత్త లేకుండా.

రామారావును గమనించి ఎక్కి జీపులో కూర్చున్నాడు త్యాగరాజు. అతని పక్కన రామారావు కూచోగానే జీపు బయలుదేరింది. అక్కడికి కాకినాడ పదమూడు కిలోమీటర్లే.

కిందిస్థాయి నుంచి ప్రమోషన్ల మీద జిల్లా ఆఫీసరు హోదాకు వచ్చిన వ్యక్తి త్యాగరాజు. కష్టపడి పని చేస్తాడు. రామారావును ఎంతో అభిమానిస్తాడు కూడా. రామారావు ప్రస్తుతం ఛార్జీ పుచ్చుకునే ప్రాంతీయ స్థాయి ఉద్యోగాన్ని కూడా అతనే తాత్కాలికంగా నిర్వహిస్తున్నాడు.

హైదరాబాదు నుంచి క్రితం మధ్యాహ్నం పంపిన సామన్ల లారీ వచ్చిందా అని అడిగి రాలేదని తెలుసుకున్నాడు రామారావు. లారీతో పాటు వస్తూన్న సత్యానికి ఊరూ, అద్దె ఇల్లూ బాగా తెలియటం చేత ఇబ్బంది లేదనీ, సామన్లు దింపేందుకు మనుషుల్ని ఏర్పాటు చేశాననీ చెప్పాడు త్యాగరాజు.

గెస్టుహౌసుకి చేరుకున్నాక కాఫీలు ముగించి, స్నానాలు వగైరా పూర్తి చేసుకుని అతనితో మాటలకు దిగాడు రామారావు. జ్యోత్స్న, రత్న జీపు డ్రైవరు పైడితల్లితో బాగా స్నేహం చేసుకుని

ముట్టించి కుర్చీలో చేరగిలపడుతూ అన్నాడు.

ఓ క్షణం నిదానించి అతన్ని చూసి చెప్పిందామె.

"నా కేదో భయంగా ఉన్నదండీ! నే నెంత మొత్తుకున్నా వినకుండా నా కున్న ఆ నాలుగయిదు నవర్ణ నగానట్రతో నహా నమస్తం ట్రంకుల్లో, బీరువాల్లో నర్దించి లారీలో వడేశారు. అదింతవరకూ రాలేదు. మన కర్మ బాగులేక ఏ అవాంతరమో జరిగి ఉండదు కదా!"

కళ్ళు మూసుకుని సిగరెట్టు పీలుస్తూ ఉండిపోయాడే గాని, అతను మాట్లాడలేదు. పెన్నను పీలవుతున్నాడని గ్రహించింది. ఓ క్షణం ఆగి, మెల్లగా ఆ మాటలు చెప్పేందుకు ఏమాత్రం ఇష్టంలేనిదానిలా అన్నది.

"ఈ జోరు వర్షంలో ఏ అడవిలోనో పల్టీ కొట్టడమో, మరేదైనా ఏక్సిడెంటు కావటమో జరిగితే మన సామాన్లలో ఉప్పు, పప్పు దగ్గర్నుంచి, బీరువాలు, పుస్తకాలు, స్కూటరు దాకా ఏ ఒక్కటీ మిగలదు! నాకు ఊహించేందుకే భయంగా ఉంది! లారీ కూడా బాగా పాతదండీ! ముసలి డ్రైవరు. చూపు ఆనుతుందో లేదో? అన్నట్టు మన స్కూటరూ..." గబుక్కున ఆగిపోయింది. ఆగి అతని వంక నిశితంగా చూసింది. అతనికి స్కూటరు మూడవ బిడ్డలాటిదని తెలుసామెకి. స్కూటరుకి ఏమీ కాలేదు గదా!

నిండుగా నీళ్ళు, ఓ మగ్, కిరోసిన్ స్టవ్, కొన్ని గిన్నెలు, - రెండు మడతమంచాలు, రెండు, మూడు బ్లాంకెట్లు, మరి కొన్ని వస్తువులు తెప్పించి ఉన్నాయి. ఓ లీటరు పాలు, కొంత పంచదార, ఓ చిన్న సీసాలో ఇన్‌స్టెంటు కాఫీపొడరూ ఉన్నాయి. ఈ రాత్రి క్యూడా సామాన్లు రాకుంటే అవసరమయ్యే కనీస సౌకర్యాలవి. హొటల్నుంచి కేరియరు తెప్పించే ఏర్పాటయింది.

ఆరు గంటలకే చీకటి పడింది. వర్షం కొంత తెరిపిచ్చినా చలిగాలులు వీస్తున్నాయి. ఓ విడత కాఫీలు పూర్తయ్యాయి. కొత్త ఆఫీసరుగారితో పరిచయం చేసుకుందుకు వచ్చిన కొంతమంది ఉద్యోగులతో నహా అందరి మొహాల్లోనూ ఆత్రత ఉంది.

ఏలూరు, విజయవాడ, ఖమ్మం ఆఫీసులకు ఫోను చేసి అక్కడి జిల్లా అధికారుల నహాయంతో లారీ గురించి పోలీసు రిపోర్టు చేస్తే బావుంటుందేమోనని ఒక నమయంలో స్ఫురించింది త్యాగరాజుకు. రామారావుకూ ఆ ఊహ నచ్చింది గాని అతను లారీ నంబరు రాసుకోలేదు. కనీసం డ్రైవరు పేరు కూడా అతనికి తెలీదు. నంబరు లేకుండా ఆచూకీ తీయటం కష్టం! ఆ ప్రయత్నం విరమించుకున్నారు.

రాత్రి తొమ్మిది గంటలవరకూ నమయం చాలా

ఆమెకు గాని, అతనికి గాని ఏమాత్రం ఆకలనిపించటంలేదు. పిల్లలు తీసుకోగా మిగిలిన పెరుగులో నీళ్ళు కలుపుకుని గ్లాసుల్లో పోసుకుని తాగి కూర్చున్నారు. ఇద్దరిలోనూ అంతర్గతంగా ఎంతో ఆందోళన పైకి చెప్పకున్నా. తప్పకుండా అనుకోని దేదో జరిగినట్టుగా పదే పదే తోచి చికాకు పెడుతూంది.

మళ్ళీ వుంజుకున్న వర్షం, హోరున వీస్తున్న గాలి కలిసి వాతావరణం సినిస్టర్‌గా అనిపిస్తూంటే, మనసులు కీడును శంకిస్తున్నాయి. లారీకి తప్పకుండా ఏదో ప్రమాదం జరిగి ఉండితీరాలన్న దృఢవిశ్వాసం క్రమేపీ కలుగుతున్నది. ఊహించేందుకే భయంకరంగా, దుర్భరంగా అనిపిస్తూం దా ఆలోచన!

పెన్నుతో వచ్చిన తలనొప్పి విపరీతమై కణతలు, నుదురు పగిలిపోతున్నాయి రామారావుకు.

"ఆ రెండో మంచంమీద కా సేపు పడుకో, నేను కూచుని ఉంటాను" అన్నాడు.

ప్రియంవదకు కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి. పెళ్ళయిన ఈ ఎనిమిదేళ్ళలోనూ భర్త ఇంత డీలా పడిపోవటం రెండు, మూడుసార్లు చూసి ఉంటుంది. మెల్లిగా లేచి వచ్చి అతన్నానుకుని నిల్చుని అతని తలను ప్రేమగా నిమురుతూ ఎదమీదకు తీసుకున్నది.

## ఎడమచేయి వాటం ఎందువల్ల వస్తుంది?

మన రెండు పాదాలూ నమానంగా ఉంటాయా? తడిపాదాల ముద్రలు తీసుకొని, వాటికి అన్ని నమాంతర రేఖలు గీసి చూస్తే, రెండు పాదాలు నమానంగా లేవని తెలుస్తుంది.

ఎడమ పాదం కంటే కుడి పాదం ఎందువల్ల పెద్దదిగా ఉంటుంది? తడి పాదాల ముద్రలు చూసినా, చెప్పుల జత చూసినా, రెండు పాదాల మధ్య ఉండే తేడా కనిపిస్తుంది. ఈ తేడాకు ఉండే కారణాల మీద పరిశోధనలు జరిగాయి.

శరీరాన్ని నిలువునా చీల్చిచూస్తే, అది రెండువైపులా నమానంగా లేదు. అద్దంలో ముఖం చూసుకుంటే, కుడి భాగానికి ఎడమ భాగానికీ తేడా కనిపిస్తుంది. కాళ్ళు కూడా కచ్చితంగా నమానంగా లేవు! వాటి దార్ఢ్యం కూడా వేరుగానే ఉంది.

ఎడమ పక్క చిన్న గుండెకాయ, కుడి పక్క పెద్ద కాలేయం ఉండటం మనకి తెలును. శరీరంలోపల ఉండే అనమానతల కారణంగా, అస్థిపంజరం పెరుగుదలలో కూడా అనమానత వచ్చింది స్వల్పంగా. మెదడులో సైతం అటువంటి అనమానత ఉంది. ఎడమ అర్ధభాగం కుడి అర్ధభాగం కంటే భిన్నంగా ఉండటమే కాకుండా, దాని ఆధిపత్యం కూడా ఎక్కువే! పైగా మెదడులో ఎడమ అర్ధభాగం కుడివైపు అవయవాలను, కుడి అర్ధభాగం ఎడమవైపు అవయవాలను నియంత్రణ చేస్తూ ఉండటం, నడిపిస్తూ ఉండటం మరొక విశేషం.

అందువల్ల ఎడమవైపు అవయవాలకంటే, కుడివైపు అవయవాలు మరికొంత స్ఫుటంగా, దృఢంగా ఉండటం జరిగింది. కుడివైపు అవయవాల నైపుణ్యం కూడా ఎక్కువే.

అరుదుగా, నూటికి నలుగురు ఇందుకు భిన్నంగా ఉంటారు. వారి మెదడులో కుడివైపు అర్ధభాగం, ఎడమ అర్ధభాగం మీద ఆధిపత్యం వహిస్తుంది. అందువల్ల ఎడమవైపు అవయవాలు ఎక్కువ నమర్థవంతంగా ఉంటాయి. పుర చెయ్యి వాటం అందువల్ల వస్తుందని అంటారు. అయితే బాల్యం నుంచి ఇచ్చే శిక్షణ, అభ్యాసం ఈ ప్రవర్తనను మార్చిన నందర్భాలు చాలా ఉన్నాయి.

వికలాంగులు వివిధ రంగాలలో నైపుణ్యం సాధించగలగడం, పట్టుదలతో కృషిచేసి ప్రకృతి మీద విజయాన్ని సాధించవచ్చని నిరూపిస్తూ ఉందనడంలో నందేహం లేదు.

డి. వి. ఆర్. భాస్కరశాస్త్రి

"టేక్ థింగ్స్ లైట్లీ ప్రియా! రిలాక్సవు. సాయంత్రం ఆరు ప్రాంతంలో మనం కిరాయి కొంపలోకి వెళ్తున్నాం. ఆలోపల సామాన్ల లారీ రాకపోదు" కళ్ళు మూసుకునే చెప్పాడు రామారావు "గాడ్‌బ్లెనజ్ ఫర్ దిస్!"

** ** **

సాయంకాలం నరిగ్గా అయిదున్నరకు త్యాగరాజు వచ్చాడు. సామాన్లు ఇంకా రాలేదన్న కబురు కూడా తెచ్చాడు. ఆ వర్షంలోనే అందరూ జీపులో ఆఫీనర్ల కాలనీలో అద్దెకు తీసుకున్న ఇంటికి వెళ్ళారు. చుట్టూ కాంపౌండు. లోపల నాలుగ్గదుల ఇండిపెండెంట్ హౌస్. మరీ పెద్దది కాకున్నా పొందికగా, సౌకర్యంగా ఉంది. ప్రియంవదకు నచ్చింది. అంతకంటే ఎక్కువగా పిల్లలకూ.

నాలుగు మడతకుర్చీలు, రెండు బకెట్ల

మందకొడిగా అతిభారంగా గడిచింది. ఏ రాత్రి వేళయినా లారీ వస్తే సామాన్లు దించేందుకు ఇద్దరు మనుమ లుండేలా ఏర్పాటు చేసి సెలవు తీసుకుని త్యాగరాజు, మిగిలిన ఉద్యోగులు వెళ్ళిపోయారు తెల్లారగానే మళ్ళీ వస్తామని చెప్పి.

ఆ ఇద్దర్నీ వరండాలో పడుకోమని చెప్పి, వరండాకూ, హాలుకూ మధ్య ఉన్న తలుపు మూసి లోనికి వచ్చాడు రామారావు. ఓల్టేజీ హెచ్చు తగ్గులకు రెపరెపలాడుతున్న లైట్లు పుటుక్కున పోయాయి. తడుముకుంటూ వెళ్ళి కొవ్వొత్తి ఒకటి వెలిగించి ఓ కిటికీ మూలకు పెట్టాడు. బ్రీఫ్‌కేసులోంచి మస్కిటో కాయిల్ తీసి వెలిగించి ఓ పక్కన పెట్టాడు. పిల్లలు నిద్రపోతున్నారు.

ప్రియంవద దిగాలుపడి కూర్చుని ఉంది.

"మీరూ చాలా వర్రీ అవుతున్నారు కదూ! అయ్యో మనమేం చేయగలం? ఏదవుతే అదవుతుంది. మీరూ కా సేపు పడుకోండి!"

ఆమె నడుం చుట్టూ చెయ్యి వేసి మరింత దగ్గరగా తీసుకుని అనునయంగా నొక్కాడు. "నిజమే! మన మిప్పుడు చేయగలిగిం దేమీలేదు. రేపు ఉదయం ఫర్దర్‌గా ఆలోచిద్దాం. రిలాక్స్" అన్నాడు.

ఓ నిముషం అలా ఉండి తరువాత వెళ్ళి మడతమంచంమీద నడుం వాల్చింది ప్రియంవద. మరి కొంత సేపటికి ఆమె ఏడుస్తున్నట్టుగా వెక్కిళ్ళు వినిపించా యతనికి. పిల్లల మంచంమీంచి లేచి దగ్గరకు వెళ్ళి ఆప్యాయంగా భుజం తట్టాడు. ఊహ తెలిశాక చాలా తక్కువసార్లు కన్నీళ్ళు వచ్చి ఉంటాయి రామారావుకు. అలాటి అత న్నీ సామాన్ల లారీ

జీవన్మరణ సమస్యగా మరీ బేలగా చేసేసింది. కరెంటులేని ఆ చీకటింట్లో, కొత్త ప్రదేశంలో—కొవ్వొత్తి వెలుతుర్లో కదలాడుతూన్న క్రీనీడలూ, బయటి ప్రపంచపు తుఫాను బీభత్సమూ కలిసి అతని మనోనిబ్బరాన్ని పూర్తిగా దెబ్బతీశాయి.

"కళ్ళు మూసుకుంటే అన్నీ పాడు దృశ్యాలండీ! వద్దనుకున్నా అవే! లారీ చెట్టుకు గుద్దుకుని రోడ్డు పక్కని పొంగుతున్న కాలవలో పడ్డట్టూ, స్కూటరు పప్పు అయినట్టూ, బీరువాలు, పుస్తకాలు సమస్తం కొట్టుకుపోయినట్టూ, డ్రైవరూ, సత్యం ఇద్దరూ కాబిన్లో ఇరుక్కుపోయి బయటకు రాలేక మునిగిపోయినట్టూ..." వెక్కిళ్ళు ఆపుకుందుకు ప్రయత్నిస్తూ ఆగి ఆగి చెబుతుంది ప్రియంవద—"స్నోయీ దెబ్బల్తో చెయిన్ తెగి పక్కకు పడిపోయి, రోడ్డు అంచుకు దేక్కుంటూ వెళ్ళి 'కుయ్యో' మని ఏడుస్తూన్నట్టు!"

ఆమె కన్నీళ్ళను మృదువుగా తుడుస్తూ అన్నాడు రామారావు. "నువ్వు 'న్యూరోటిక్' అయిపోతున్నావు. కాసేపు లారీ విషయం, సామాన్ల విషయం మరిచిపోతేనే బావుంటుంది. వైనాటె కప్పాఫ్ కాఫీ నౌ?"

తనను తాను నిబ్బరించుకుని కొవ్వొత్తి తీసుకుని వంటింట్లోకి వెళ్ళి దాచి ఉంచిన పాలతో పొగలు కక్కుతూన్న కాఫీ తయారుచేసి పది నిముషాల్లో పట్టుకు వచ్చిందామె.

మస్కిటో కాయిల్ పొగ మరీ ఎక్కువై గది నిండిపోతూండటంతో కిటికీ తలుపొకటి తెరిచాడు రామారావు. తెరలు తెరలుగా చలిగాలిలోనికి దూసుకు వచ్చి కొవ్వొత్తి ఆరిపోయింది. చిమ్మచీకటి. అప్పుడప్పుడూ చలిగాలితో కలిసి ఓ చినుకు. వర్షం కురవడం ఆగిపోయింది. కప్పల, కీచురాళ్ళ వింత వింత శబ్దాలు వినిపిస్తున్నాయి. అనాహ్లాదంగా, కొంచెం భీతావహంగా ఉంది వాతావరణం.

తడుముకుంటూ వచ్చి మంచంమీద కూర్చుని ఓ సిగరెట్ వెలిగించుకుని కాఫీ సిప్ చేయసాగా డతను. కొవ్వొత్తి మళ్ళీ వెలిగించే ప్రయత్నం చేయకుండా ప్రియంవద వచ్చి అతన్ని అనుకుని కూర్చుంది.

** ** **

గబుక్కున కళ్ళు తెరిచాడు రామారావు. కరెంటు వచ్చినట్లుంది. లైటు వెలుగుతూ, ఫాన్లు తిరుగుతూ ఉన్నాయి. తను కూర్చున్న మంచంమీదనే ఓ పక్కగా వాలిపోయి ముడుచుకు పడుకుని నిద్రపోతోంది ప్రియంవద, బాగా వడలిపోయిన ముఖంతో, మధ్యకు లోతుగా, జారుడుగా ఉండే మడతమంచంలో ఒకరిమీద ఒకరు కాళ్ళు వేసుకుని, ఇరుక్కుని నిద్రపోతున్నారు పిల్లలిద్దరూ. టైము చూసుకున్నాడు. వేకువన మూడు గంటలు కావస్తోంది.

తలుపులు మెల్లగా తట్టిన చప్పుడు వినిపించింది. ఆ చప్పుడుకే తనకు మెలకువవచ్చి ఉండాలి! అప్పుడతనికి బయట హడావిడిగా నలుగురైదుగురు మనుషులు తిరుగుతున్న శబ్దాలూ, వాళ్ళ మాటలూ వినిపించాయి. ప్రియంవద భుజం పట్టుకుని సున్నితంగా అటూ ఇటూ కుదిపాడు. బద్ధకంగా కళ్ళు తెరిచి, వర్తమానం చటుక్కున గుర్తు రావటంతో తొట్రుపాటుగా లేచి కూర్చుంది.

మళ్ళీ ఎవరో తలుపు తట్టారు. మాటలు కూడా ఈసారి స్పష్టంగా వినిపించాయి "అయ్యగారూ, సామాన్లు వచ్చేసినయి" అని.

సంతోషంతో ఒంట్లో పులకరింపు కలిగింది రామారావుకు. దిగ్గున లేచి వెళ్ళి తలుపులు తెరిచాడు. కృష్ణభగవానుడి విశ్వరూపాన్ని చూసి అర్జును డెలా ఆనందించి ఉంటాడో—గుమ్మానికవతల సన్నటి జల్లులో వీపున నల్లని టార్పాలిన్ కప్పుకుని గంభీరంగా నిల్చున్న పెచ్చులూడిన పసుప్పచ్చరంగు పాత 'టాటా' లారీని చూడగానే—అవగతమైందతనికి.

వరండాలో ఓ మూల నిల్చుని బీడీ పీలుస్తూ చేతులు చాపి ఏదో చెబుతూన్న డ్రైవరు రామారావుని చూడగానే చటుక్కున బీడీని అవతల పారేసి, చేతులు జోడించి నమస్కారం చేశాడు. చిందరవందరైన జుట్టు, పీక్కుపోయిన ముఖం, ఎర్రటి కళ్ళు నిద్రలేమిని, అధిక శ్రమని సూచిస్తున్నాయి. "అయ్యగార్ని మా చెడ్డ కంగారెట్టేసినాం!" అన్నాడు తల గీరుకుంటూ బెదురుగా నవ్వి.

ప్రతి నమస్కారం చేస్తూ "అబ్బే... ఏం లేదు..." అన్నాడు రామారావు తాపత్రయమంతా మరిచిపోయి తేలిగ్గా నవ్వి.

లారీ క్లీనరు టార్పాలిన్ బిగించిన తాళ్ళు విప్పుతున్నాడు వర్షపుజల్లులో నానుతూనే. లైట్లన్నీ వెలిగి ఇల్లు పట్టపగలుగా అయింది.

విజయవాడకూ, ఏలూరికీ మధ్యలో లారీ కుడివేపు ముందు టైరు పగిలిపోయి, ఎలా అదుపుతప్పి ఊగిసలాడిందో, ఎలా స్పీడు తగ్గించి బండిని కంట్రోలు చేసి రోడ్డు పక్కకు తీసుకొచ్చి ఆపగలిగాడో, ఎంత ప్రమాదం తప్పిపోయిందో, క్రితం రాత్రి పది గంటల నుంచి ఈ రాత్రి ఎనిమిదివరకు టైరు మళ్ళీ సరిచేయించుకుందుకు ఎన్ని తిప్పలు పడవలసివచ్చిందో ఏకబిగిన ఏకరువు పెడుతూన్న డ్రైవరు రామారావు ముఖం చూసి అర్ధాంతరంగా ఆగిపోయాడు.

టార్పాలిన్ పూర్తిగా కప్పి ఉన్న లారీ వెనుక భాగాన్ని తదేకంగా చూస్తూ మెల్లగా అడిగాడు రామారావు—"స్నోయీ... స్నోయీ...స్నోయీ ఏది?"

ఒక్క నిముషం పాటు అందరూ నిశ్శబ్దంగా ఉండిపోయారు. భరించలేని నిశ్శబ్దం! వెనుకపాటుగా నిల్చున్న ప్రియంవద ఆత్రంగా చూస్తూంది.

అంతవరకూ ఓ మూలకు నిల్చున్న సత్యం బెరుకు బెరుగ్గా రెండడుగులు ముందుకు వేసి, తల దించుకుని వినీ వినపడనట్లు "టైరు బరస్టయి లారీ రాకాసిలాగా అటూ ఇటూ ఊగటంతో... స్కూటరుకు కట్టిన తాడు ఆ బరువుకు తెగి, స్కూటరు స్నోయీ మీద పడిందయ్యగారూ! గమనించుకోలేదు మేం. లారీని నిలిపిన కాసేపటికి రెండు బన్ను ముక్కలు వేద్దామని చూద్దును గదా, స్కూటరు కిక్ స్టార్టరు డొక్కలో గుచ్చుకుని స్నోయీ..." చెబుతూ ఆగిపోయాడు.

"స్నోయీ చచ్చిపోయింది...అవునా...?" మగతలోంచి అన్నట్లుగా పాలిపోయిన ముఖంతో గొణిగాడు రామారావు. ★



